# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 5-11-2025 | పేజీలు :5




## సీతానగరిల్లో డోల సేవ పరవశించిన భక్తజనం





3లో



## కొనుగోలు కేంద్రాలు సరే..!

# తడిసిన ధాన్యం సంగతి ఎలా..?

- కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం
- రైతు కంట కన్నీరు..!
- వర్షానికి చేతికి వచ్చిన పంట నేలపాలు..!
- కానరాని అధికార నాయకులు...?
- రైతులకు పరిహారం అందేనా..?

5లో

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ భైరయ్య




**కామారెడ్డి రూరల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ ఆటో డ్రైవర్ భైరయ్య కామారెడ్డిలో ఆటో డ్రైవర్ గా కామారెడ్డిలో భైరయ్య కిషన్ బట్టల షాప్ దగ్గర ప్యాసింజర్ తన ఆటోలో ఎక్కడ జరిగింది మళ్లీ ఆమె కామారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ లో దిగారు భైరయ్య కామారెడ్డి పాత బస్టాండ్ ఆటో స్టాండ్ దగ్గరికి వెళ్లినంక చూసేసరికి అతని ఆటోలో పర్సు కనబడింది పర్సులో చూడగా అందులో 10 వేల రూపాయలు ఉండడం జరిగింది మళ్లీ ఆటో డ్రైవర్ కామారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి ఆమెని వెతికి ఆమెకి ఆ ఆ పర్సును అందజేయడం జరిగింది ఆటో డ్రైవర్ కి బాధితులు చాలా సంతోషం వ్యక్తం చేశారు

# రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం


**కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**ఇందల్వాయి, నవంబర్ 04,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి సొసైటీ పరిధిలో గల కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేస్తున్నామని సింగిల్విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల తీవ్ర నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అయన హామీ ఇచ్చారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించినప్పటికీ రైతులకు చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఆయన మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలను 20 రోజుల ముందే ప్రారంభించామని దీపావళి తర్వాతనే రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటి నుండి దాదాపు ఇప్పటివరకు 50 లారీలు తూకం వేశామని అందులోనుండి మూడు నాలుగు లారీల వరకు వెయిట్ లాస్ కావడంతో రెండు కిలోల కడతాను రైస్ మిల్లర్లు విధించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క రైతుకు టార్పాలిన్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండాలని ఎమ్మెల్యే గారు సివిల్ సప్లై వాళ్లతో మాట్లాడి రైతుల ధాన్యం తడువకుండా ఉండాలని తాడిపత్రిలు అందిస్తున్నామని అయన అన్నారు. కొందరు రైతులను వాడుకొని రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. చేతనైతే ఆగినా లారీలను అన్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపోని ఆరోపణలతో రైతులకు నష్టం చేసే విధంగా మీడియా సమావేశం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన మండిపడ్డారు. ఈ విధంగా చూస్తే సొసైటీ డైరెక్టర్ నామాల గంగాధర్ ది కూడా కడ్తలేకుండా తూకం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, బైరి రవి, శ్రీనివాస్, నర్సా రెడ్డి, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# దేశాయ్ బీడీ కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వ సలహాదారుడు పి. సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం**



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 4 (ప్రజా జ్యోతి):** భీడీపెడరేషన్ అధ్యక్షుడు ఏఎస్. పోశెట్టి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందన్, మాజీ జెడ్పి చైర్మన్ విఠల్ రావు, సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్ లఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు (కేభినెట్ హెూదా మంత్రి) పి.సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్ లో కలసి మంగళవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. సమస్య తీవ్రతను, కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. ఈ సందర్బంగా భీడీపెడరేషన్ అధ్యక్షుడు ఏఎస్. పోశెట్టి జెడ్పి చైర్మన్ విఠల్ రావులు మాట్లాడుతు.. దేశాయ్ యాజమాన్యం కార్మికుల పొట్ట కొట్టి, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ వేతన ఒప్పందాలకు ఎగ నామం పెట్టి కార్మికులకు ఇవ్వాల్సిన కూలీల్లో నుండి పది రూపాయలు తక్కువ చేసి ఇవ్వడం ఇటు కార్మికులను అటు ప్రభుత్వాన్ని మోసం చేయడమేనన్నారు. రోజుకు వేయి బీడీలకు పది రూపాయల చొప్పున 70వేలమంది వద్ద కోట్లాది డబ్బుల్నిదోచుకున్నారన్నారు. కార్మికుల్ని మోసం చేస్తూ డబ్బులు దండుకొని మోసం చేస్తున్నారన్నారు. మరొక వైపు వేయి భీడీలకు సరిపోయే అంత ముడిసరుకులు (ఆకు, తంబాకు, దారం) ఇవ్వడం లేదు అని అదికూడా నాసిరకంది ఇవ్వడం వల్ల మరింత నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడింది అన్నారు. తమ దోపిడీ చాలదు అన్నట్టుగా పితారా పేరుతో ఉన్న నాసిరకం జీరో తినుబండారలను, ప్రభుత్వ అనుమతి లేనివి కార్మికులకు అంటగడుతున్నారాన్నారు. (విక్రయస్తూన్నరన్నారు). దీని వల్ల కార్మికులు ఇష్టం లేకున్న కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది అని అన్నారు. దేశయ్ బ్రదర్స్ కంపెనీ చేస్తున్న ఆర్థిక దోపిడీ విషయంలో చట్టరీత్య చర్యలు తీసుకొని 10సంవత్సరాలనుండి దోచుకున్న కోట్లాది డబ్బులను కార్మికులకు తిరిగి చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్, రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, తెలంగాణ ప్రగతిశీల భీడీవర్క్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం. ముత్తేన్న, ప్రధానకార్యదర్శి ఆర్. రమేష్, ఉపాధ్యక్షురాలు వి. సత్తేమ్మ తదితరులు ఉన్నారు.

# ద్యార్థులకు ఐడి కార్డుల వితరణ



**భిక్కనూరు నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** భిక్కనూరు మండలంలోని ఎంపీపీఎస్ హెచ్ డబ్ల్యూ పాఠశాలలు కామారెడ్డి డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ కృష్ణయ్య 50 భిక్కనూరు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో కామారెడ్డి డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ కృష్ణయ్య 55 మంది విద్యార్థులకు ఐడి కార్డుల వితరణ చేశారు. పాఠశాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందజేస్తానని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి.

**రెంజల్, నవంబర్ 04 ( ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల ప్రధాన కార్యదర్శిగా కల్లూరి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. పి ఆర్ టి యూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యూ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అనునిత్యం మండల ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం కష్టపడి పనిచేస్తానని, ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా బాధ్యులకు తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై పాటుపడతనని పేర్కొన్నారు. అనంతరం ప్రమాణ స్వీకార సభకు విచ్చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు సిద్ధమైన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు

**పిట్లం నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా పరిధిలో జరగనున్న 58వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు కోసం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లు సిద్ధమయ్యాయి. ఈ పోటీలు నవంబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు పెద్దపల్లి జిల్లా ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాలలో జరుగనున్నాయి. జిల్లా జట్టు ఎంపిక కోసం పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 12 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక చేశారు. మంగళవారం జరిగిన శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీ.డి. అతిఖుల్ల, ముఖ్య అతిథి ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జట్టు శిక్షణకు అవసరమైన వసతులు కల్పించిన దాతలు కవిత మేడం, దశరథం, డాకూరి వెంకట రెడ్డి, ఇమ్రోజ్, రమణరావు, అలాగే క్రీడా దుస్తులు అందించిన కొవురి శివకుమార్, విజయ్‌కుమార్ గార్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, ప్రియాంక, సంజీవ్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో పోటీ పడనున్న జిల్లా క్రీడాకారులను అభినందించారు.



# సీతానగరిల్లో డోల సేవ పరవశించిన భక్తజనం

**భీంగల్ నవంబర్ 4 ప్రజాజ్యోతి:** అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసె నీవుయ్యాల పలుమార్లు ఉఛ్వాస పవనమంధుండ నీ భావంబు దెలిపె నీ వుయ్యాల... ఉయ్యాల అంటూ భక్తి సంకీర్తనలతో ఆలయ ధర్మకర్తలు ఆ దేవదేవుని డోలసేవని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు మంగళవారం సీతానగరిపై ఆలయ పండితులు డోల సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మధుర ఘట్టాన్ని తిలకించిన భక్తజనం ఆనంద పరవశంతో మునిగి తేలారు. స్వామివారి ఆలయానికి పశ్చిమ వైపున ఉన్న జోడు లింగమునకు వెళ్లే దారిలో ఉన్న సీతానగరంలో గల నాలుగు స్తంభాల రాతి మండపంలో డోల సేవ కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఉత్సవమూర్తులను పల్లకిలో వేద మంత్రోచ్చారణల నడుమ భాజా భజంత్రీలు మేళతాళాలతో సీతానగరంలోని మండపానికి తీసుకువచ్చి డోల సేవను కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ పారవశంలో మునిగిపోయారు. తిరుగు ప్రయాణంలో జోడులింగంలకు ఎదురుగా నిలిపి శ్రీ లక్ష్మీనరసింహుని నుంచి జోడు లింగముల దర్శనం చేసుకున్నారు. హరి హరులను ఒకే చోట దర్శించుకోవడం వల్ల పాప పరిహారం పొందుతారని భక్తుల నమ్మకం.

**నేడు రథోత్సవం ( జాతర )**

ఉత్సవ దినములలో వర్ణనాతీతమైన రథోత్సవం నేడు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందినది. ప్రతి యేటా కార్తీక మాసంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా



నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో నిర్వహించే జాతర కు జిల్లా నుండే కాకుండా రాష్టం నలుమూలల నుండి భక్తులు తరలి వస్తారు. నేడు జరిగే రథోత్సవానికి సుమారు లక్ష మంది హాజరు అయ్యే అవకాశం ఉంది. ఆలయ అర్చకులు జాతర కొరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పంట నష్టంపై ఆవేదనలో గాంధారి రైతులు

**మొలకలు రావడంతో పెట్టుబడి కూడా దక్కదేమోనని భయం**

**గాంధారి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** గాంధారి మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు రైతులకు తీవ్ర ఆర్థిక దెబ్బతీశాయి. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట తడిసిపోవడంతో కంకుల్లోనే మొలకలు రావడం ప్రారంభమైంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాదేమోనన్న ఆందోళన రైతుల్లో పెరిగిపోతోంది.రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ు “ఎన్నో కష్టాలు పడి పండించిన పంట వర్షానికి నాశనమైపోయింది. మొలకెత్తిన మొక్కజొన్నను వ్యాపారులు కొనడానికి ముందుకు రావడం లేదు. ఇలా అయితే మా పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది” అని వాపోతున్నారు.ప్రభుత్వం తక్షణమే పరిస్థితిని సమీక్షించి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని




రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మొలకెత్తిన మొక్కజొన్నను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేస్తే కొంత ఉపశమనం లభిస్తుందని వారు భావిస్తున్నారు.

# ఎరువులు, విత్తనాల దుకాణాలపై తనిఖీలు

**గాంధారి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** గాంధారి మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల డీలర్ల దుకాణాలపై మంగళవారం రోజు వ్యవసాయ శాఖ అధికారి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజలింగం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, నిల్వ వివరాలను పరిశీలించామని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ కలిగిన దుకాణాలను మాత్రమే ఆశ్రయించాలని సూచించారు.






# పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి కి ఘన సన్మానం.

**రెంజల్, నవంబర్ 03 ( ప్రజాజ్యోతి ) :** రెంజల్ మండల పిఆర్టియూ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కల్లూరి శ్రీనివాస్ రెడ్డికి రెంజల్ మండల కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డికి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇలాంటి ఎన్నో పదవులు పొంది ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ ముందుకు సాగాలని ఆయన కోరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పి ఆర్ టి యూ ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు మండల ఉపాధ్యాయుల సమస్య ల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ ఉపాధ్యక్షులు అనంత ప్రవీణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ ఏజాస్,అనంత ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల అంతరస్థాయి పోటీలో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రభంజనం

**మాచారెడ్డి నవంబర్ 4. (ప్రజా జ్యోతి) :** మాచారెడ్డి మండల అంతరస్థాయి క్రీడోత్సవాల భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల్లో మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు సెయింట్ జాన్స్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు క్రీడల్లో గెలుచుకొని ఉపాధ్యాయుల మరియు క్రీడా కమిటీ మరియు సెయింట్ జాన్స్ పాఠశాల యాజమాన్య, ఉపాధ్యాయులతో అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా సెయింట్ జాన్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో మండల అంతర క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులు జి అక్షర ఎన్. రూహిక, సుస్మిత.జి. అక్షిత్ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పి. శ్రీకాంత్, యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందించి వారు భవిష్యత్తులో మరిన్ని క్రీడలలో పాల్గొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరుతో పాటు మరిన్ని బహుమతులు గెల్పొందాలని కోరారు.



# తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**ఎల్లారెడ్డి, నవంబర్-4(ప్రజా జ్యోతి):** తేమ, తాలుతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి చేశారు. మంగళవారం మండలంలోని హాజీపూర్ తాండ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకాల వర్షంతో తడిసి ముద్దయి మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షం కారణంగా నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.తేమ, తాలు పేరుతో కొనుగోలు చేయక పోవడంతో పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు నష్టపోయారన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ, తాలుకు లింకు పెడుతూ ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా



యంత్రాంగం స్పందించి ఐకేపీ కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, గణేష్ నాయక్, రైతులు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి నవంబర్ 4:** బీబీపేట మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా వద్ద బిబిపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మన సైనికుల పోరాట పటిమను ఆపరేషన్ సిందూర్ మన జవాన్ ల ధైర్య సహసాలను గూర్చి వ్యంగ్యాంగా మాట్లాడటం జరిగింది. మన దేశ గౌరవాన్ని దెబ్బ తీసేలా మాట్లాడిన తీరును నిరసిస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ బీబీపేట్ మండల అధ్యక్షులు అల్లం ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఓబీసీ



జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, మండల ప్రధానకార్యదర్శి పిడుగు శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, పోసు శివ, రంజిత్ గౌడ్ మల్లారెడ్డి, భరత్, రాములు బిబిపేట పట్టణ అధ్యక్షులు సూరు సురేష్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంబ్రిష్,కుమార్ గౌడ్, గెల్లు స్వామి, శేఖర్, సాయి, బాను, వంశీ, వెంకట్ బూత్ అధ్యక్షులు, మండల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పోరాట యోధుని గురించి తెలియని పొరపాట్లు

**౦ గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక**

**రామారెడ్డి నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** ప్రపంచంలోనే గొప్ప విలక్షణ వ్యక్తిగా చెప్పబడుతున్న 'ధీరశాలి కుమ్రం భీమ్' అని, ఇటీవల ఆయన 124వ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి మన్ కీ బాత్ లో చెప్పడం అభినందనీయం. భారత దేశానికి, తెలంగాణ ప్రజలకు విముక్తి లభించాలని ఆ కాలంలో ఒక ఇరవై ఏళ్ళ ఆదివాసీ యువకుడు రజాకార్లపైకి తిరుగుబాటు ఉద్యమం చేయడం గొప్ప విషయం. ఆదివాసీ పోరాట యోధుడు కుమ్రం భీమ్ సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం. అడవుల్లో ఉండే ఆదివాసులకు "జల్-జంగల్-జమీన్" పై అధికారం మాదేనని ఆదివాసీ గోండ్ తెగకు చెందిన కుమ్రం భీమ్ నినదించిన తీరు అద్భుతం. భీమ్ నిజంగా గొప్ప తిరుగుబాటు నాయకుడు. అయితే తెలంగాణ మలిదశ ఉద్యమ కాలం నుండి ఇప్పటిదాకా చాలా మంది మేధావులు, రచయితలు ఆయన గురించి గొప్పగా రాయడం విశేషమే. ఆయన ఆదివాసీల స్వయం పాలన ఉద్యమానికి పితామహుడే కాక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత కూడా. కాని భీమ్ గురించి చిన్న చిన్న పొరపాట్లు పునరావృతమౌతున్నాయి. ఆయన గురించి తెలుసుకోవడం అవసరమేననే ఉద్దేశంతో కొద్ది వివరణ ఇవ్వాలని సదుద్దేశ్యంతో రాస్తున్న వ్యాసం ఇది.



**కుమ్రం భీమ్ అనే పేరును..!**

కొమురం భీమ్ అని, కొమరం భీమ్ అని కాకుండా కుమ్రం భీమ్ లేదా కుంరంభీమ్ అని మాత్రమే రాయాలి. అలా రాయడం అక్కడి గోండ్ ఆదివాసీల భాష, ఉచ్చారణలో భాగము. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆసిఫాబాద్ ను 'కుమ్రం భీమ్ ఆసిఫాబాద్' జిల్లాగా మార్చడాన్ని కూడా గమనించవచ్చు. ఆదివాసీలలో ఎక్కువగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరపడానికి ఇష్టపడరు కానీ కుమ్రం భీమ్ వంటి యోధుల విషయంలో నిర్వహించడం జరుగుతోంది. ఆయన గొప్ప పోరాట యోధుడు కాబట్టి చాలామంది నేడు జయంతి ఉత్సవాలను సైతం జరపడానికి ముందుకు వస్తున్నారు.

**కుమ్రం భీమ్ నైజాం పోలీసుల ఎదురు..!**

కాల్పుల్లో 1940, సెప్టెంబర్ 1న మృతి చెందినట్లు వ్యాస కర్తలు రాస్తున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2014 సంవత్సరంలో జీవో నెంబర్. 87 ద్వారా 1940, అక్టోబర్ 8న అమరుడైనట్టు నిర్ధారించారు. కానీ అప్పుడు అశ్వీయుజ మాసం. ఆదివాసీల ఆచారాల ప్రకారం అశ్వీయుజ మాసంలో శుద్ధ పౌర్ణమి రోజున జోడెన్ ఘాట్ లో ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆదివాసీలు పౌర్ణమి రోజును పవిత్రంగా భావిస్తారు. గనుక ఆరోజు నుండి వారం రోజులపాటు వర్ధంతి వారోత్సవాలు గిరిజన ప్రాంతాల్లో జరుగు తుంటాయి. కాని అక్టోబర్ 27 ఆయన వర్ధంతి రోజు కాదు. కొమురం పులి, ఆర్ ఆర్ ఆర్ సినిమాలలో కుమ్రం భీమ్ గురించిన విశేషాలేమి లేవు. అప్పటి పరిస్థితుల్లో విడుదల కాకపోయినా 1991లో ఉత్తమ సందేశాత్మక చిత్రంగా నంది అవార్డుకు ఎంపికైనది. ఇరవై ఏళ్ళ అజ్ఞాతం వీడిన తర్వాత 2010,జులై 2న "కొమరంభీమ్" గా చిత్రం విడుదలకు నోచుకుంది. వచ్చే తరాలు బతుకుతాయి. ఉద్యమం నశిస్తే పోరాట స్ఫూర్తయినా మిగులుతుంది. వెన్నుచూపడం తగదు. వెనుతిరిగేది లేదు" అని భీమ్ చెప్పడం ఒక గొప్ప సందేశాన్ని భావితరాలకు గుర్తు చేసినట్టయింది.



# నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి

**ఏ పీ డి విజయలక్ష్మి:**

**సదాశివనగర్ నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్క మహిళ కృషి చేయాలని జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మహిళలను కోరారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో వయోజన పై మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల్లోని సభ్యురాలు అందరూ నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేసి సంఘ సభ్యులందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దాలని మహిళలను కోరారు. చదువుకోవడం వలన సమాజంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై అవగాహన పెరుగుతుందని మహిళలకు సూచించారు. అనంతర%శీ% ఐబీడీపీఎం నూకల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి అక్షరాస్యత ఎంతో అవసరమని మహిళలకు సూచించారు మహిళలు చదువుకోవడం వలన స్వయం సహాయక సంఘాల్లో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలను సులభంగా తెలుసుకోవచ్చని అన్నారు. ఏపీ ఎం ప్రసాద్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి మహిళ చదువుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఉపయోగించుక ోవాలని మహిళలను కోరారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు బాల%శీ% భాయ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి అభివృద్ధి దిశల ప్రయాణించాలని మహిళలను కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, సీసీలు ఆంజనేయులు, రాజు, అకౌంటెంట్ రమేష్, వివోఏలు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తేమశాతం మిషన్లను ప్రభుత్వమే అందజేయాలి....

**-మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి**

**నాగిరెడ్డిపేట్,నవంబర్04(ప్రజాజ్యోతి):** కొనుగోలు కేంద్రాలకు,రైస్ మిల్లర్లకు ప్రభుత్వమే తేమశాతం మిషన్లను అందజేసి రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహ రెడ్డికి నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో ఐకేపీ,సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన దాన్యాన్ని రైస్ మిల్లర్లకు పంపగా అక్కడ వినియోగిస్తున్న తేమ శాతం మిషన్లు తప్పుగా నమోదు చేస్తున్నాయని,వాటిని తొలగొంచి కొత్త మిషన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని,కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం 14 నుంచి 15 వరకు వచ్చిన దాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లర్లకు పంపిస్తే రైస్ మిల్లర్ల దగ్గర తేమశాతం 17 కు పైగా వస్తుందని లారీనలోని దాన్యం బస్తాలు దింపకుండా మొండికేస్తున్నారన్నారు. మ్యాచర్ సక్రమంగా లేదని, లారీ నుండి దాన్యం బస్తాలు దింపకుండా మొండి సాకులు చూపిస్తూ లారీని వాపస్ చేస్తాం లేదంటే ఒక బస్తా ఒక్కటికి కిలో నుండి రెండు కిలోలు తరుగు ఇవ్వండి లేదా లారీని వాపసు తీసుకువెళ్లండి అంటు రైస్ మిల్లర్ల యజమానులు రైతుల ధాన్యం నుంచి కోత విధించడం సమంజసం కాదని,అధికారుల పర్యవేక్షణ లేక ఈ ఇబ్బంది గురవుతుందని వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.



# కొనుగోలు కేంద్రాలు సరే..! తడిసిన ధాన్యం సంగతి ఎలా..?

**రామారెడ్డి నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** గత వారం రోజులు గా కురుస్తున్న వర్షానికి ఆగమవుతున్న రైతులు వారి గోడు వినే వారే కరువు.దేశానికి వెన్నెముక రైతు అనే ప్రచారం కొనసాగుతుంది. అదేవిధంగా దుక్కి దున్నే ఎద్దు బాధపడితే ఆ చేనులో పంట పండదు, రైతు కన్నీరు పెడితే దేశం బాగుపడదు అనే సామెత ను అప్పుడప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు చెప్పే మాటలు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో కురుస్తున్న తుఫాను ప్రభావం,వానకు కోత కోసి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయిన తరుణంలో ఏ ఒక్క ప్రతినిధి గాని, అధికారులు గాని, నాయకులు, రైతుల పక్షాన ఉండి రైతు మేలు కోరి రైతుల ను పరామర్శించిన దాఖలాలు ఎక్కడ..? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే క్రమంలో రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ లు ప్రకృతి వైపరీత్యాలు కలిగిన ఎడల లేదా కలుగుతున్న తరుణంలో అప్రమత్తమై ఆ యొక్క సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత తో రైతుకు వెన్నుముక లాంటి రెవెన్యూ శాఖ ఇటు వ్యవసాయ శాఖ సమన్వయంతో రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ రైతుకు సవ్యంగా మేలు జరిగేలా ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని రైతుల విశ్వాసం..?

**గత నెల రోజుల క్రితం రైతన్నలకు బారి నష్టం..!**

గత నెలరోజుల క్రితం కురిసిన భారీ తుఫాను ప్రభావం వలన రైతుల పంటలు భారీ ఎత్తున నష్టం వాటిల్లింది.అని ప్రభుత్వము ప్రకటించిన విషయం విధితమే అయితే హుటాహుటిన ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పటికప్పుడు వ్యవసాయ, రెవిన్యూ శాఖలు అప్రమత్తమై రైతుల పంటలు ఎంతవరకు దెబ్బతిన్నాయో అనే అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. తదుపరి ఇప్పటివరకు కూడా రైతుకు నయా పైసా కూడా పరిహారం అందకపోవడం పై రైతులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

**వాస్తవానికి జిల్లావ్యాప్తంగా 40 శాతం వరకు కోతలు..!**

మిగతా పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి కొన్నిచోట్ల నేలపాలు, మరికొన్నిచోట్ల రాలిన వరి ధాన్యం వలన రైతును శోక సముద్రంలో ముంచేత్తుతున్నది. అయినప్పటికీ అధికార యంత్రాంగం స్పందించి తడిసిన ధాన్యాన్ని రైతులకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఇదే క్రమంలో వాతావరణం అనుకూలించక వరి పొలాలకు దోమపోటు, దుంపకులు, వారిపై కాండంతో, కొంకి నల్లి, మాని పండు, లాంటి ఇతరత్రా రోగాలు సమీపిస్తున్నాయి. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పంటలను పర్యవేక్షించి ఈ యొక్క పంటల ప్రభావాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత, ఇంకా కోత కోయని వరి పొలాలకి నష్టం వాటిల్లినట్లయితే ఆర్థికంగా కొంతమేర రైతుల ను ఆదుకునే సదుద్దేశంతో ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు

**భిక్కనూరు నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** భిక్కనూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి రాజగంగారెడ్డి ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు టీ ఎస్ ఏ టి మరియు తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించడం జరిగింది . అదేవిధంగా క్విజ్ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) భిక్కనూర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇన్చార్జిగా తిప్పాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం యాదగిరి వ్యవహరించాడు. వ్యాసరచన, ఉపన్యాస క్విజ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ఆరవ తారీకు రోజు జిల్లా స్థాయిలో నిర్వహించబోయే కార్యక్రమంలో మండల తరపున పాల్గొంటారు అని మండల విద్యాధికారి రాజగంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భవాని, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి

**- మద్నూర్ మండలం మార్కెట్ యార్డ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి.**

**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్నూర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కాటన్ జిన్నింగ్ మిల్లుల వారితో చర్చించారు. జిన్నింగ్ మిల్లు, సిపిఓ మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ ,,స్థానిక లోకల్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు, సంబధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుండి కొనుగోలు ప్రక్రియ జరగాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, దీనికి కామారెడ్డి జిల్లా కాటన్ మిల్లర్స్ , ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సుముఖతను వ్యక్తపరిచారన్నారు. అకాల వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర (ఎంఎస్పి) చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్లు: సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ



అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని సమస్యల పరిష్కారం: సాంకేతిక లోపాలు,సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . పత్తి కొనుగోలు ప్రక్రియ ను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం (మొయిసచర్ కాంటెంట్) పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మార్కెటింగ్ అధికారి రమ్య, కార్యదర్శి రాజకుమార్, సిబ్బంది, సీసీఐ ప్రతినిధులు, పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఐకేపీ ద్వారా రుణాలు మంజూరు చేయాలి

**-ఏపీఎం రాంనారాయణ గౌడ్**

**నాగిరెడ్డిపేట్,నవంబర్04(ప్రజాజ్యోతి):** మండలంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఐకేపీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఏపీఎం రాంనారాయణ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అంతర్గత రుణాలను రికవరీ చేయాలనీ,బ్యాంకు లింకేజీ లక్ష్యం ప్రకారం అన్నీ గ్రామ సంఘాలు లక్ష్యాన్ని పూర్తిచేయాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఐకేపీ ద్వారా రుణాలు మంజూరు చేయాలనీ.అలాగే మండలంలో లబ్దిదారుల్లో 99శాతం మంది మహిళా సంఘంలో సభ్యులుగా ఉన్నారు. వీరికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రూ.లక్ష రూపాయలు మంజూరు చేయాలనీ సూచించారు.మండలంలో ఒరగాళ్ళు మహాసమాఖ్య నుండి సీఆర్పీ నాగశ్రీ శోభారాణి సభ నిర్వహించుకునే పద్దతి గురించి సమాఖ్య సభ్యులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,మండల సమాఖ్య కార్యదర్శి మంజుల,కోశాధికారి మమత, సీసీలు నారాయణ,దత్తు,రమేష్, రవి,రషీద్, నజీర్, అకౌంటెంట్ రాజు,ఆపరేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక

**నాగిరెడ్డిపేట్,నవంబర్04(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్ బాల్,రబ్బీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పీడీ సబాత్ కృష్ణ తెలిపారు.సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పీడీ సబాత్ కృష్ణ ఓపెన్ కేటగిరిలో,గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన,విష్ణు వర్ధన్, వెన్నెల, కార్తీక్,వెన్నెల, అర్చన, స్టాండ్ బై మనుశ్రీ,రుచిత,అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.నవంబర్ 21,22 తేదీల్లో మహబూబ్ నగర్ లోరెండు రోజుల పాటు జరిగే నెట్ బాల్,రబ్బీ క్రీడాపోటీల్లో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీడీఓ లలితా కుమారి,డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# ఆలయానికి పూర్వ వైభవం

**రామారెడ్డి నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** జీర్ణ వ్యవస్థలో ఉన్న ఆలయాన్ని పునర్జీవనం చేయడానికి విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రఖండ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ ఆలయాన్ని శుభ్రపరచడం జరిగింది. దీనిలో భాగంగా విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా సహకార ప్రతినిధి దండబోయిన ధరి,బజరంగ్ దళ్ కామారెడ్డి జిల్లా సహ సంయోజక్ కడెం సాయికుమార్, స్వయంసేవక్ వడ్ల విశ్వ కళ్యాణ్,పాల్గొనడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి దండబోయిన ధరి మాట్లాడుతూ ఇలాగే గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరి బాధ్యత అని తెలిపారు.



# బీసీలపై చిన్న చూపు ఎందుకు

**భిక్కనూరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):** భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... నవంబర్ నెల 20వ తారీకు పార్లమెంటు సమావేశంలో తొమ్మిదవ షెడ్యూల్లో బీసీల బిల్లును చేర్చి, బీసీల 42% రిజర్వేషన్ అమలు చేసే బాధ్యతని రాహుల్ గాంధీ తన భుజస్కందాల పైన వేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, దేశంలో బీసీల సంఖ్య అధికంగా ఉన్నందున బీసీల హక్కులను కాలరాస్తున్న నియంత ప్రభుత్వాలని నిలదీసి ప్రతిష్టాత్మకమైన మార్పుకు బాటలు వేయాలని, బీసీ బిడ్డలు బతుకుదెరువు లేక,కులవృత్తులు కొంటుబడిపోయి, పొట్ట చేత పట్టుకొని వలసలు పోయే దుస్థితిని మార్చి బీసీల ప్రగతికి బాటలు వేయాల్సిన బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకుంటాడని, బీసీల ముద్దుబిడ్డగా,ఎంబిసి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పత్రికాముఖంగా తెలియజేశాడు. అదేవిధంగా బీసీల న్యాయపరమైన హక్కులను నెరవేర్చకుంటే మరో మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.



## ఉభయ ఆలయాలలో లక్షదీపార్చన

**రామారెడ్డి నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ ఆలయాలు శ్రీ సీతారామచంద్ర రాజరాజేశ్వర ఆలయాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో లక్ష దీపార్చన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్,సిబ్బంది రంగు రవీందర్ గౌడ్ తెలిపారు.





# అదుపుతప్పి ఆటో బోల్తా

**ఎల్లారెడ్డి నవంబర్ 4 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డి మండల సమీపంలో మంగళవారం ఆటో బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు... ఎల్లారెడ్డి మండల పరిధిలోని సబ్దల్పూర్ వద్ద హైదరాబాద్ నుంచి కామారెడ్డి జిల్లా మమ్మనగర్ మండలం సింగీతం గ్రామానికి చెందిన గంగాధర్ ప్రయాణిస్తున్న ఆటో ఒక్కసారిగా హ్యాండిల్ క్లచ్ పనిచేయకపోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లో పడిపోయింది. సమీప పంట పొలాల్లోని ప్రజలు వెంటనే వారిని సురక్షితంగా రోడ్డుపైకి తెచ్చి అనంతరం వారిని వేరే ఆటోలో వదిలిపెట్టారు. ఈ ఆటోలో గంగాధర్ తో పాటు అతని భార్య ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

# జాతీయ రహదారి పనులకు పట్టణ ప్రజలు సహకరించాలి....

**- ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి**

**ఎల్లారెడ్డి, నవంబర్ 4,(ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనులకు పట్టణంలోని వ్యాపారస్థులు, దుకాణ, ఇంటి యజమానులు, ప్రజలు సహకరించాలని, ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహారెడ్డి అన్నారు. పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపుల వేగవంతంగా సాగుతున్న జాతీయ రహదారి పనుల నేపథ్యంలో, మంగళవారం ఆర్డీఓ స్థానిక వ్యాపార సముదాయ, షాపు, ఇంటి యజమానులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జాతీయ రహదారి అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యం కోసం జరుగుతున్నాయని, ఎవ్వరు కూడా పనులకు ఆటంకం కలగకుండా సహకరించాలని, కేంద్ర ప్రభుత్వ సూచనలను గౌరవించి, తాత్కాలికంగా తమ వ్యాపార సముదాయ షాపులు, వ్యాపార సముదాయాలు, ఇళ్ల ముందు ఉన్న షెడ్ లు, సామాగ్రి తొలగించి సహకరించాలని ఆర్డీఓ పార్థ సింహారెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలు అధికారుల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకుంటేనే పట్టణ పురోగతి సాధ్యం అవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్, జాతీయ రహదారి అధికారులు, గిర్దావర్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి మున్సిపల్ సిబ్బంది, నాయకులు, పట్టణ ప్రజలు ఉన్నారు.

## జెమిని తాండలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**గాంధారి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** గాంధారి మండలం జెమిని తాండాలో మంగళవారం రోజు పశువైద్యాధికారి డాక్టర్ వేణు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వాతావరణం మార్పు వలన పశువులు రోగాల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు.



## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించిన ఇస్రోజీవాడి బి ఆర్ ఎస్ కార్యకర్తలు

**కామారెడ్డి రూరల్ నవంబర్ 4 ప్రజా జ్యోతి :** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం హైదరాబాదులో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు గత నెల 28న పరమపదించారు కావున ఇస్రోజీవడి గ్రామ బీరస్ కార్యకర్తలు మాజీ మంత్రి మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్త రాజు సిద్ధం స్వామి చిందం మల్లేష్ బుల్లె బాల మల్లు తదితరులు పాల్గొన్నారు

